తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
28 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# నా ఆరాటం పోరాటం జిల్లా ప్రజల గురించే..




**నేనేంటో జిల్లా ప్రజలకు తెలుసు**
**బతికినంత కాలం జిల్లా ప్రజలతోనే..**
**ఈ మట్టి వాసన తెలిసినోడిని..**
**గెలిపించండి మీ గొంతుకనవుతా...**
**ఓటర్లకు ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి**

ఖమ్మం, ఏప్రిల్ 27, (జనం సాక్షి) :
నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను..ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను ...వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను .. నా తల్లి పుట్టిన ఊరు కొక్కిరేణి గ్రామం.. నా గొంతులో ప్రాణం ఉన్నంత కాలం ప్రజలతోనే.. వారి మధ్యలోనే ఉంటా...ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కోట్లాడి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు. గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు, ప్రాజెక్టులు, నిధులు ,అనేక సమస్యల పైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు. నా జీవితం తెరిచిన పుస్తకం అని , ఎప్పుడూ 24 గంటలు మా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా సేవచేస్తున్నానని తెలిపారు .ఎవరు ఏ పని మీద ఆఫీసుకు వచ్చిన, ఢిల్లీ వచ్చిన అందర్నీ కలుపుకొని వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ఆరాటం..నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు. ఆ రెండు పార్టీల ఎంపీ అభ్యర్థులు ఏనాడు తెలంగాణ గురించి గానీ జిల్లా ప్రజల సమస్యల గురించి గానీ పార్లమెంట్ లో మాట్లాడలేదని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి వెనక తన కృషి ఎంతో ఉందని తెలిపారు. రైల్వేలైన్లు , అండర్ వాసులు, జాతీయ రహదారులు, రైల్వేస్టేషన్ అభివృద్ధి ,సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందని చెప్పారు .కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులను తీసుకువచ్చి జిల్లాలో అభివృద్ధికి ఖర్చు చేశానని చెప్పారు .కేంద్రం పై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు. తన తల్లిది తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణి గ్రామమని, 10వ తరగతి వరకు పాల్వంచ లో, ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలతో నాకు రాజకీయాల్లోకి రాకముందు నుంచే అను బంధం ఉందని, సంపాదించిన దానిలో తన కన్నబిడ్డలకు పెట్టుకున్నట్లే జిల్లా ప్రజలకు కూడా పెట్టుకున్నానని చెప్పారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని, మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు .తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. కరోన సమయంలో 5 జిల్లాల్లో శానిటైజర్ , మాస్కులు భారీగా పంపిణీ చేయడం జరిగిందని, మంచినీటి ఎద్దడిని ఎదు ర్కొన్న గ్రామాలకు ట్యాంకర్లు పంపి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని గుర్తు చేశారు .ఏ సమస్య వచ్చినా నా ఇంటి సమస్య గా భావించి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం

మిగతా 2లో..



## పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సి విజిల్

**సి విజిల్ ఆప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పిర్యాదులు**
**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**నల్గొండటౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంబంధించిన పిర్యాదులు వెంటనే సి-విజిల్ యాప్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినచో ప్రజలు సి-విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బాధ్యతాయుత పౌరుని చేతిలో బ్రహ్మాసం సి-విజిల్ యాప్ అని, ఇందులో ఓటర్ల ను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, నగదు, వస్తువులు, మద్యం ద్రవ్యాలు పంపిణీ చేయడం, ప్రజల ఆస్తులను అనుమతి లేకుండా ప్రచారాలకు వినియోగించడం, కుల మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఓటర్లను రవాణా, అసత్య వార్తల ప్రసారం, చెల్లింపు వార్తలు ప్రచురణ, మారణాయుధాలు కలిగి ఉండడం, ఇతర ఎన్నికలకు సంబందించిన ఫిర్యాదులను చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను వెంటనే సి-విజిల్ లో అప్లోడ్ చేయడంతో నిర్ణీత కాల వ్యవధిలో ప్లైయింగ్ స్క్వాడ్ టీం ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఎంపీ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాపై నిఘా

**ఇతరుల గురించి అనుచిత పోస్టింగులు పెడితే చర్యలు**
**మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ**
**-సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్ మీడియా సైట్లు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ఎక్స్ ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాక్యాలు, అనుచిత పోస్టింగులు పెడితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ డివైజ్ లు సీజ్ చేస్తామని అన్నారు.

## కొత్తగూడెంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్



**లక్ష్మీదేవిపల్లి,ఏప్రిల్ 27 ( జనం సాక్షి)**
కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలవేళ భారీ షాక్ తగిలింది. జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న జేవీఎస్ చౌదరి శనివారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సుదీర్ఘ మంతనాల అనంతరం త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు తెలిపారు.తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి కొత్తగూడెంలో తనదైన ముద్ర వేసుకున్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకోనున్న జేవీఎస్ చౌదరి ముఖ్య నాయకులు కార్యకర్తలు వందలాది మంది యువత. జేవీఎస్ చౌదరి నిర్ణయంతో కొత్తగూడెంలో బి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది అని రాజకీయ విమర్శకులు చర్చించుకుంటున్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ పై క్విజ్

ఖమ్మంటౌన్,ఎప్రిల్27(జనంసాక్షి)

భారత ఎన్నికల సంఘం సూచన మేరకు శనివారం నాడు స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఆర్ట్స్ -ఎన్.ఎస్.ఎస్-ఐ.క్యూ.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు "భారత దేశం లో ఎన్నికల ప్రక్రియ"పై క్విజ్ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. నలభైమంది విద్యార్థులు పది గ్రూపులుగా పాల్గొన్నారని వెల్లడించారు. ప్రథమ బహుమతి ని నాజియా, శివాని, నరసింహ, జ్ఞానేశ్వర్, ద్వితీయ బహుమతి ని ఉదయ్ కిరణ్, హర్షవర్ధన్, బి.నవీన్, ఎస్.నవీన్ గ్రూపులు గెలుపొందాయని తెలిపారు.క్విజ్ నిర్వహణలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఏ.ఆర్ సత్యవతి,



పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వై.రవివర్ధన్, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.రమేష్, చరిత్ర, ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా.జి.వెంకయ్య,ఎన్.వెంకన్న, నరసింహారావు, అధ్యాపకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు,టీ.ఎస్.కేసి మెంటార్ వేలాద్రి పాల్గొన్నారు.



## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం..

మధిరఆర్సి ఏప్రిల్ 27(జనంసాక్షి)

మదర సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జమ్ముల కోటేశ్వరరావు సరిత ల కుమారుడు కీర్తిశేషులు చిరంజీవి జమ్ముల సాధ్వి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోనీ వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి అక్క బావ సాయికిరణ్ కావ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా విచేశారు. ఈ సందర్భంగా మదిర సేవా సమితి అధ్యక్షులు పల్లబోతుల ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఆర్కే ఫౌండేషన్ లో ఎంతోమంది అనాధలకు సేవ చేస్తున్నారని ప్రతి ఒక్కరు తమ సేవలను పేద ప్రజలకు అనాధలకు వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో దాచేపల్లి ముత్యాలు, సీనియర్ రిపోర్టర్ మువ్వా రామకృష్ణ, మాజీ శివాలయం చైర్మన్ కోమటిడి శ్రీనివాసరావు ,సెక్రటరీ ఆర్యవైశ్య జిల్లా విద్యా కమిటీ వంగవీటి రాజశేఖర్, కోశాధికారి లక్ష్మణరావు దాచేపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు. సాయికిరణ్ కావ్య ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, డీసీసీ పొదెం

బూర్గంపహాడ్ ఏప్రిల్ 27 (జనంసాక్షి) :





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుక కు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ గాంధీ, సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకటనారాయణ, ఇంగువ రమేష్, నాగిరెడ్డి, రెడ్డమ్మ, కామేశ్వరి చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా ఆరాటం పోరాటం జిల్లా ప్రజల గురించే..

ఆసన్నమైందని చెప్పారు. తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు .

పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ జిల్లా ఎల్లలు , జిల్లా నైసర్గిక స్వరూపం, జిల్లా సమస్యలు తెలియనటువంటి వ్యక్తులు పోటీలో ఉన్నారని అన్నారు. జిల్లా గురించి ప్రజా సమస్యల గురించి నిత్యం ప్రజల మధ్య ఉండే నామను గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధి స్తుందని అన్నారు . జిల్లా చరిత్ర తెలియని వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జిల్లా అభివృద్ధితో ఎటువంటి సంబంధం లేనివ్యక్తులను తిప్పికొట్టాలని అన్నారు. టూరిస్టుల్లా వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఏడు నియోజకవర్గాల ప్రజలు నామను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అందరివాడైన నామ జీవితం తెరిచిన పుస్తకమని, అజాత శత్రువు అని , ఆయనకు ఓటు వేసి పార్లమెంటుకు పంపాల న్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించా లన్న నామ ను మంచి మెజార్టీతో గెలిపించాలని మధు చెప్పారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనాఉందన్నారు .ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు .ఈ నెల 29 ,30 తేదీల్లో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ 60 ఏళ్ల పాటు ప్రజల్ని గోస పెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు.ఈ సమయంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని ,తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమీ లేదని ,ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కేసీఆర్ బిసి లకు ఇచ్చారని, కెసిఆర్ ను బీసీలంతా కాపాడుకోవాలని

అన్నారు. విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఉప్పల వెంకట రమణ, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల హక్కుల కోసం నిరంతర పోరాటం.. శ్రావణ్ కుమార్.,



ఖమ్మం అర్బన్,ఎప్రిల్27 (జనంసాక్షి)

ఈరోజు ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయం నందు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఎన్ ఎఫ్ పి ఈ రాష్ట్ర అధ్యక్షులు లెనిన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళ్లనం లో ప్రభుత్వ, ఉన్నతాది కారుల ఆశాస్త్రీయ టార్గెట్స్ తో ఇబ్బందులు కలుగజేస్తూ ఏ కొత్త పథకం వచ్చినా గ్రామీణ తపాలా ఉద్యోగుల మీద ప్రయోగించడం జరుగుతోందని ఇవ్వవలసిన సౌకర్యాలు తాత్సర్యం చేస్తూ మానసిక వత్తిడికి గురిచేస్తున్నారని హక్కుల కోసం గళం ఎత్తితే ఉక్కుపాదం మోపుతున్నారని లెనిన్ శ్రీనివాస్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక, కర్షక, మేధావి, సామాన్య ప్రజల ను హక్కులకు దూరం చేస్తూ పేదవారిని కడు పేదలు గా పన్నులతో వెన్ను వెన్నువిరుస్తుందని సంపన్నులు, పెట్టుబడి దారులకు అప్పులు మాఫీ చేయడం ఏలేవారు ఎవరి పక్షమో తెలియజేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం నిలదీసి ప్రశ్నించే సంఘాల పై కక్ష పూరీతంగా సంఘ గుర్తింపు రద్దుచేస్తుందని ఈ నిరంకుశాలు ఎన్ ఎఫ్ పి ఈ కి కొత్తకాదు న్యాయస్థానాలలో పోరాడి గెలిచి ఉద్యోగుల సంక్షేమం కోసం నిలిచిందని గుర్తుచేశారు రాష్ట్ర కార్యదర్శి ఏ. శ్రవణ్ కుమార్ అదే విధంగా మన హక్కుల సాధన కోసం భవిష్యత్ పోరాటలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. మరో రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాగా వేరు పోరాటాలు చేసిన సంఘాలు ఇటీవల దేశ వ్యాప్తంగా రెండు సంఘాలు విలీనమై పోరాట ప్రణాళిక తో ముందుకు సాగడం హర్షణియమని పోస్టల్ ఉద్యోగులకు శుభం జరిగే రోజులని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో పట్టాభి, మౌలాలి, జిల్లా కార్యదర్శులు బందేల నాగరాజు, పెరుగు నాగేశ్వర్రావు, ఏలూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్, తుమ్మ కనకయ్య,రవీందర్, మల్లయ్య, రాజేశ్వరి, రాణి, జి. రామారావు, సురేష్ తదితరులు మాట్లాడినారు.

## ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి)

ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు లో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా లోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందుకోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు, యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8886661866, 8886861866 నెంబర్కు సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటావులు మూడు మృతి

### విద్యుతాధికారుల నిర్లక్షమే ఫలితమై అంటున్న రైతులు



కారేపల్లి, ఏప్రిల్27(జనంసాక్షి) : కారేపల్లి మండలం సూర్యతండాలో విద్యుద్ఘాతంతో మూడు దుక్కిటావులు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల రైతులు కధనం ప్రకారం... సూర్యతండాకు చెందిన బానోత్ రాంచంద్, బాదావత్ హన్మ, బానోత్ మోతీలాల్ లకు చెందిన మూడు ఆవులు మేతకు గ్రామ సమీపంలోని బానోత్ లక్ష్మన్ పోలం వైపు వెళ్ళాయి. ఇటివల ఈదురుగాలులతో కూడి వర్షం పడి సమయంలో వ్యవసాయ బావులకు వెళ్తున్న విద్యుత్ లైన్ వైర్లు తెగి భూమి పడ్డాయి. వాటిని ఎవరు గమనించలేదు. మేతలు వెల్లిన ఆవులు విద్యుత్ వైర్లను తాకి అక్కడికక్కడే మృతి చెందాయి. మండలంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దాని ఫలితమై మూగజీవులు మృత్యువాతకు గురైనాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన పశువుల యాజమానులకు పరిహారం ఇచ్చి అదుకోవాలని వారు కోరుతున్నారు.

# ఇల్లు కూల్చి వేత యత్నం .. మహిళలపై దాడులు తగవు..

## నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్

## డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్. .

ఖమ్మం బ్యూరో,ఎప్రిల్27(జనంసాక్షి)

కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగా ఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు , ఒక డోజర్ నూ తీసుకొని , ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం , ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు . వెంటనే నిందితులను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించి , బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు డిమాండ్ చేశారు . శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు , మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు . కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని , ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు . పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు . స్థానిక పోలీసులు కొందరు , మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు . వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు . నిన్న మొన్నటి వరకు బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు . ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు . జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా , బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.కె .నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం , మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు . ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని , ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు . ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని , పోలీసులు దీనిపై





ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ , ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , వివిధ ప్రజా సంఘాలు , మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి , ఉష , ఝాన్సీ , చందు , కృష్ణవేణి, సుశీల బాయ్ , స్వాతి , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ పాల్గొన్నారు .

# కెసిఆర్ పర్యటనను జయప్రదం చేయండి

ఖమ్మంటౌన్,ఎప్రిల్27(జనంసాక్షి)

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపుకు ఉద్యమకారులు కృషి చేయాలని, ఈ సందర్భంగా వాళ్లు కోరారు అదే విధంగా ఏప్రిల్ 29, 30 తారీకుల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం వస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని కూడా ప్రజలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మాజీ ఉద్యమకారులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు గెలుపుకు తమ వంతు బాధ్యతగా ఇంటింటా ప్రచారం చేసి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకి వేయాలని వాళ్లు సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటరమణ, బొమ్మరి రామ్మూర్తి, సుబ్బారావు పగడాల నరేందర్, ఎస్ కె నాగులు మీరా, కొరివి ధనలక్ష్మి జిల్లా బి.ఆర్.ఎస్ మహిళా విభాగం నాయకురాలు మరియాకు కుమారి, గొరిల్లా నరసింహారావు లింగబోయిన సతీష్ , పోతురాజు రమాదేవి,అచ్యుతారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# ట్రాన్స్ జెండర్ పర్సన్స్

## ఓటరు అవగాహన సదస్సు

ఖమ్మం బ్యూరో,ఎప్రిల్27(జనంసాక్షి)

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ట్రాన్స్ జెండర్లకు ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. %×ఇూజ% జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మధుసూదన్ నాయక్ , సన్యాసయ్య , డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీరామ్ మరియు డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి, పోలింగ్ రోజున తప్పక ఓటు హక్కు వినియోగించుకునే అవసరాన్ని మరియు ఎలక్షన్ కమిషన్ యొక్క విధివిధానాలను ఉల్లంఘించిన ఎడల మరియు ఓటర్లను ప్రోలోబపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సి-%జఇస్త్రఇశ్రీ% యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని సమగ్రంగా వివరించడం జరిగింది. అట్లాగే ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులు ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని తెలియజేసినారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ట్రాంజెండర్ మే 13న ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను సదస్సులో అధికారులు వారికి అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ట్రాన్స్జెండర్ లు పాల్గొని ఓటరు అవగాహనా సదస్సును విజయవంతం చేసినారు.

# వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ

## ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు ఏప్రిల్ 27(జనం సాక్షి)



వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల ఆరోగ్య సంరక్షణలో భాగంగాకల్లూరు బస్టాండ్ లో 60 రోజులపాటు దాతల సహకారంతో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీతో పాటు, చల్లని కూలింగ్ మినరల్ వాటర్ అంద చేయడం అభినందనీయమని కల్లూరు ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్ స్పష్టం చేశారు .. ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 26 వ రోజుకు చేరుకున్న సందర్భంగా శనివారం బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ .రాజశేఖర్ రెడ్డి తన దాతృత్వంతో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్ లు 200 పంపిణీ చేయాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు. భానుడి భగభగ లతో మండుతున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతలకు, వేసవిలో దాహార్తికి అల్లాడుతున్న ప్రయాణికులు డిహైడ్రేషన్కు గురికాకుండా ఉండేందుకు దాతలు ముందుకు వచ్చి ప్రతిరోజు, చల్లని మంచినీరు ,మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు .సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కృషితో గత మూడు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో చల్లని మినరల్ వాటర్ తో పాటు మజ్జిగ అందించడం అభినందనీయం అన్నారు. కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఇంత మంచి సౌకర్యాలు కల్పిస్తూ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సత్తుపల్లి డిపో యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ రాజశేఖర్ రెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు కూడా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజలు ప్రయాణికులు,వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని ప్రయాణికులు తీసుకునే విధంగా నిత్యం ఓఆర్ఎస్ పాకెట్లు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి అందించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో జీవకోటి మనుగడకు నీరు అత్యంత ప్రాముఖ్యత కలిగిందని అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటం కోసం ఆరోగ్య రక్షణలో భాగంగా స్వచ్ఛమైన మంచినీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం సంతోషదాయకం అని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఇంకా విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దాతలు స్పందించి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీ ఓ సురేష్ బాబు, పంచాయతీ సెక్రెటరీ కృష్ణారావు, బత్తుల పల్లి కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కల్లూరు గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు, మెట్రో స్టూడియో నిర్వాహకులు అబ్దుల్ హబీబ్ ,ఆర్టీసీ డ్రైవర్ యడవల్లి హరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 31వ డివిజన్ లో బిజెపి గడప గడపకు ప్రచారం

ఖమ్మంటౌన్,ఎప్రిల్27(జనంసాక్షి)

ఈరోజు భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కొరకు 31వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు 293 వ. పోలింగ్ బూత్ లో ఇంటింటికి వెళ్లి ,బిజెపి పార్టీ విధి విధానాలను వివరించి ఓట్లను అభ్యర్థించడం జరిగింది .ప్రధాని మోడి సుపరిపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షమ పథకాలను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దార్ల మల్లేశ్వరి , బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# రామసహాయం రఘురాం రెడ్డిని అదిత్యక మెజార్టీ తో గెలిపించండి

## మంత్రి తుమ్మల నాగేశకవర రావు

ఖమ్మం టౌన్,ఎప్రిల్27(జనంసాక్షి)

ఈ రోజు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ తుమ్మల నాగేశ్వరరావు హాజరై ప్రసంగించారు..ఈ సందర్భం గా తుమ్మల మాట్లాడుతూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డినీ అదిత్యక మెజార్టీ ప్రజలు గెలిపించాలని ఆయన ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు,జిల్లా అధ్యక్షులు పువ్వాలా దుర్గాప్రసాద్ గారు, నగర అధ్యక్షులు జావెద్,రాయల నాగేశ్వరావు ,బాలసాని లక్ష్మీనారాయణ ,సాదు రమేష్ రెడ్డి ,గుత్తా వెంకటేశ్వరరావు,నల్లమల్ల వెంకటేశ్వరావు ,బాలగంగాధర్ తిలక్ , అబ్దుల్ రషీద్,దొబ్బల సౌజన్య,చావా నారాయణరావు, కార్పొరేటర్లు మలీదు జగన్ ,కమర్తపు మురళి,లకావత్ సైదులు, మలిదు వెంకటేశ్వర్లు,రావురి సైదుబాబు, కమతం రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు డివిజన్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు నాళం సతీశ్ ,వెల్ది మధు కిశోర్ తదితరులు పాల్గొన్నారు ..

## నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడే జహంగీర్ ను గెలిపించాలి




చిట్యాల ఏప్రిల్ 27 (జనం సాక్షి): వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాడే సిపిఎం పార్టీని ఆదరించాలని భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ అన్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల లో శనివారం నిర్వహించారు. మండలంలోని పిట్టంపల్లి వెలిమినేడు నేరడ గ్రామాల్లో నిర్వహించిన బహిరంగ సభలలో ప్రసంగించారు నేరడ గ్రామంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, ఈ ప్రాంతంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని కల్లుగీత కార్మికుల కోసం ఏనాడు పోరాటం చేయని బూర నర్సయ్య గౌడ్ గీత కార్మికుల ఓట్లు అడిగినట్లు లేదన్నారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజెపిని ప్రజలు తిరస్కరించాలని కోరారు ఈ ఎన్నికల్లో డబ్బులు ఉన్నవాళ్లు పార్ట్ టైం గా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఏలాంటి వ్యాపారాలు లేని ,ఫుల్ టైం గా ప్రజల కోసం పోరాడే పేద వాడిని తనకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎమ్మెల్యేలు ఎంపీల పార్టీ ఫిరాయింపు లను ప్రోత్సహించి ప్రశ్నించే వాడిని లేకుండా చేస్తున్నారని అన్నారు అయోధ్య లోని రామ మందిరం ప్రారంభోత్సవము లో సనాతన సంప్రదాయాలను పాటించని నరేంద్ర మోడీని ఓడించాలని అన్నారు. పార్లమెంట్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం సిపిఎం అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ ,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,జిట్ట సరోజన, మల్లం మల్లేష్, స్థానిక నాయకులు పామనగుండ్ల ఆచ్చాలు ,ఆర్రూరి శ్రీనివాస్ ,కందగట్ల గణేష్, కల్లూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటుకు పంపించండి
## పేదల గలం పార్లమెంట్లో వినిపిస్తాను
### ఎండి జహంగీర్

**స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండా**

**ఇరిగేషన్ ప్రాజెక్టులపై పార్లమెంట్లో లేవనెత్తుతాను**



చిట్యాల ఏప్రిల్ 27 (జనంసాక్షి): స్థానిక సమస్యలు ప్రధాన ఏజెండగా సిపిఎం పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం నాడు సిపిఎం పార్టీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భువనగిరి నియోజకవర్గంలో ప్రధానంగా ఉదయం సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులు,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, బస్వాపురం రిజర్వాయర్ , ఎస్సారెస్పీ కెనాల్, దేవాదుల ఎత్తిపోతల కాలువల నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గంగానది శుద్ధి చేయడానికి 20వేల కోట్ల నిధులను కేటాయించింది కానీ మూసీ నదిని శుద్ధి చేయడానికి ఏ మాత్రం నిధులు కేటాయించని చిత్తశుద్ధి లేని ప్రభుత్వానికి గద్దె దించాలని అన్నారు విమర్శించారు. కడపలో ఎయిమ్స్ వేల కోట్ల నిధులు కేటాయించగా బీబీనగర్ లోని ఎయిమ్స్ కు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించక తెలంగాణ మీద కేంద్రం వివక్ష చూపుతుందని అన్నారు. గతంలో భువనగిరి నియోజకవర్గం నుండి గెలిచిన పార్లమెంటు సభ్యులు కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న తనను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో లౌకిక , ప్రజాస్వామ్య విధానాలు దెబ్బతిన్నాయని అన్నారు ఎలక్ట్రోల్ బాండ్స్ పేరుతో బిజెపి 8 వేల కోట్ల రూపాయల అవినీతి చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ వాళ్లకు అమ్మి పేద ప్రజల నెత్తిన బారాన్ని మోపిందని ఈరోజు ఏ ప్రభుత్వం చేయని విధంగా లక్ష 50 వేల కోట్ల అప్పులు చేసిందని. అన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పామన గుండ్ల ఆచ్చాలు, ఆరూరి శ్రీనివాసులు మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవే సంజీవని లక్ష్యం - డా. కృష్ణ

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 27




దేవరకొండ పట్టణంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో నిర్మించిన సంజీవని ఆసుపత్రి యాజమాన్యం సేవ నిరథితో గత కొద్ది కాలంగా ఎంతో మంది పేద గర్భిణీ మహిళలకు ఉచితంగా కాన్పులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈరోజు సైదాబాద్ కు చెందిన చినిపిలి మౌనిక ఇద్దరు కవలపిల్లలకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు డా. కృష్ణను అభినందిస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యులు డా. కృష్ణ మాట్లాడుతూ పేదవాడికి ఆరోగ్యం అందని ద్రాక్షలా మారుతున్న కాలంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ ఆసుపత్రిలో ఉచితంగా కాన్పులు నిర్వహించడం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. అదేవిధంగా అత్యవసర వైద్యం కోసం దేవరకొండ ప్రాంతం నుండి హైద్రబాదుకు వెళ్ళే పేదలకు పూర్తిగా ఉచితంగా అంబులెన్సు సర్వీసు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఇక నుండి వెలకు వెల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా సాధారణ ఖర్చులతో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు సంజీవని ఆసుపత్రి కల్పిస్తుందని ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవా నిరతితో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి తోటి వైద్యులు, యాజమాన్యం, వైద్య సిబ్బంది మద్దతు తెలుపు పేద ప్రజల పట్ల వారు చూపుతున్న ఔదార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ నెల 30 నుండి ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): భావి పౌరులైన బాల బాలికలకు మహోన్నతమైన మన సనాతన ధర్మం, సంస్కృతి సంప్రదాయాలను నేర్పించటం ద్వారా వారిలో ఆధ్యాత్మిక, నైతిక, మానవతా విలువలను పెంపొందించాలనే పవిత్ర ఆశయంతో ఈ నెల 30 నుండి వచ్చే నెల 10 వరకు జిల్లా కేంద్రంలోని భగవద్గీతా మందిరంలో ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శిక్షణా తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు వారి 8 నుండి 15 సంవత్సరాల లోపు చిన్నారులను ప్రతిరోజూ ఉదయం 8.30 నుండి 11.30 గంటలవరకునిర్వహించే ఉచిత శిక్షణ తరగతులకు పంపించాలని కోరారు.

### చిన్నారుల లోని శృజానాత్మక శక్తిని వెలికి తీసే ఉద్దేశంతో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నల్గొండటౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి) నల్లగొండ పట్టణంలోని రవీంద్ర నగర్ కాలని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్నటువంటి శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో వేసవి శిక్షణ శిబిరం ఆదివారం నుండి ప్రారంభం చేస్తున్నట్లు నిర్వాహకులు తొగోటీ రమేష్ చారి తెలియజేశారు. చిన్నారుల లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే ఉద్దేశంతో ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఈ శిబిరంలో కూచిపూడి, భరతనాట్యం, కథక్ డ్రాయింగ్, తెలుగు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ చక్కటి అవకాశాన్ని నల్లగొండ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాల కొరకు 9553985143, 9297251309 సంప్రదించాలని కోరారు.



## పోలీసులకు సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఆళ్లపల్లి ఏప్రిల్ 27 (జనం సాక్షి) మండలంలోని పలు శుభ కార్యక్రమాలకు హాజరవుతున్న, సమయంలో ఎలక్షన్ కోడ్ తనిఖీలలో భాగంగా ఏర్పాటు చేసిన మండల పరిధిలోని అనంతోగు లో శనివారం పోలీస్ చెక్ పోస్ట్ నందు స్థానిక ఎమ్మెల్యే వాహనాన్ని పోలీసులు తనిఖీ నిర్వహించారు. వాహన దిగి పోలీసులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రతీష్ ,హెడ్ కానిస్టేబుల్ వేములపల్లి రాజేశ్వరరావు, కానిస్టేబుల్ యండ్రాతి శ్రీనివాసరావు ,టి ఎస్ ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.



### తపాలా జీవిత బీమా లో చేసిన సేవలకు మేడి అంజయ్య కు సన్మానం

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 27 (జనంసాక్షి) : కూరెళ్ల బిపిఎం తపాలా జీవిత బీమా భువనగిరి సబ్ డివిజన్లో గ్రామీణ ప్రజల ద్వారా ఆర్ పి ఎల్ ఐ చేసి రెండవ స్థానం లో నిలిచిన కూరెళ్ల బిపిఎం మేడి అంజయ్యకు నల్గొండ డివిజన్ సూపర్డెంట్ రఘునాథ స్వామి చేతుల మీదుగా సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కె భూమయ్య,ఐపిఒ రవికుమార్, మేలు ఒర్సిల్, బాలకృష్ణ, యాదయ్య బిపిఎంలు సురేష్,లక్ష్మీ నర్సయ్య,శివ,మురళి ,నవ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



### మల్లెపెల్లి సావిత్రమ్మ దశదిన కార్యక్రమం..

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 27. జనం సాక్షి. సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సావిత్రమ్మ దశదిన కార్యక్రమానికి ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రముఖ రెడ్డి, సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, బద్దుల యాదగిరి, శంకర్, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇస్రో సైంటిస్ట్ ఉమామహేశ్వరరావు కు సన్మానం

ఖమ్మం, ఏప్రిల్ 27, (జనం సాక్షి) :
చంద్రయాన్-3 ప్రయోగం విజయంలో కీలక పాత్ర వహించిన ఖమ్మానికి చెందిన వల్లూరు ఉమామహేశ్వరరావు ను అంతర్జాతీయ ఆంగ్ల నిపుణులు, మాజీ సైనిక ఉద్యోగి ఎస్ఎం అరుణ్ ఘనంగా సన్మానించారు.స్థానిక శ్రీనగర్ కాలనీ లోని సైంటిస్ట్ ఉమామహేశ్వరరావు స్వగృహంలో ఇస్రో సైంటిస్ట్ ఉమామహేశ్వరరావు ను , ఆయన తండ్రి కోటేశ్వరరావు ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఉమామహేశ్వరరావు జిల్లాకే గర్వకారణం అన్నారు.ఆయన సతీమణి సైంటిస్ట్ మౌనిక సుప్రియ మహిళా లోకానికి స్ఫూర్తినిస్తున్నారు. కుమారుని ఎదుగుదలకు తపన తో అనునిత్యం వెన్నుదన్నుగా నిలుస్తున్న ఉమామహేశ్వరరావు తండ్రి తల్లిదండ్రులందరికీ ఆదర్శం గా నిలుస్తు న్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ లెక్చరర్ వి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యం

### ఘనంగా స్పందన డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించినప్పుడే వారు విద్య , ఉద్యోగాలలో రాణిస్తారని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందుతున్నారని అన్నారు.జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు.ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యమన్నారు.విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడవచ్చని అన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, డైరెక్టర్లు తీగల వేణుగోపాల రావు, పులి అచ్యుతరామ శర్మ, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.నాగిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయ సంకల్ప యాత్ర 2కు ఘన స్వాగతం

నిడమనూరు ఏప్రిల్ 27 (జనంసాక్షి):
నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఓట్ల ప్రచారంలో భాగంగా విజయ సంకల్ప యాత్ర 2 తలపెట్టిన రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్, పెరికకుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తిని వీరయ్య నిర్వహించిన యాత్ర శనివారం నిడమనూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని పెరికకుల సంఘ నాయకులు పెద్ద మొత్తంలో తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం లో నిర్వహించిన కుల సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిక కులస్తుల దశాబ్ద కలనీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఆత్మబంధువు అయింది అన్నారు. నల్గొండ పార్లమెంటులో ఉన్న పెరిక కులస్తులు దాదాపు 80వేల ఓట్లు కాంగ్రెస్ కి మద్దతు తెలిపి కుందూరు రఘువీర్ రెడ్డి గారికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెరికకుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున రావు మాజీ ఎంపీపీ పెరికకుల సంఘ రాష్ట్ర నాయకులు అంకతి వెంకటరమణ నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరిక కుల సంఘ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి అంకతి సత్యం, కుల నాయకులు అంకతి కృష్ణయ్య పోకల కృష్ణయ్య, సత్యం, నాగేశ్వరరావు, అంకతి వెంకటేశ్వర్లు ,బాల్తు సైదయ్య, ఇండ్ల వెంకటయ్య, జానకి రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..



తుంగతుర్తి ఏప్రిల్ 27 (జనం సాక్షి)
మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ . నాయకులు తునికి సాయిలు.గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్. మల్లెపాక వెంకన్న. రవి నాగమల్లు. గోపగాని శ్రీనివాస్.మల్లెపాక రాములు వెంకటేష్. మల్లిఖార్జున్. మల్లేష్ గోపగాని వెంకన్న. మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

### కేహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 27 (జనంసాక్షి)
రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ కొడుకు సాయికుమార్ చాడ గ్రామంలో సమీప బంధువుల ఇంట్లో ఎల్లమ్మ పండుగకు హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం వారి కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రాయిపల్లి మాజీ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ ఆత్మకూరు ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,వెంకన్న సత్యనారాయణ,వెంకటేష్ నాగరాజు, మహేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన క్రియ తో మానసిక ప్రశాంతత

### ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు: శ్రీనివాసరావు



చిట్యాల ఏప్రిల్ 27(జనం సాక్షి):
యోగా,సుదర్శన క్రియ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఏర్పాటుచేసిన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే సుదర్శన క్రియ అన్నారు. వర్తమానంలో పొందే ఆనందం కూడా ఈ క్రియలో భాగమన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా హ్యాపీనెస్ ప్రతి ఒక్కరికి అందించాలని దృఢసంకల్పంతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు కార్యక్రమంలో పాలుగొన్న సీనియర్ వాలంటీర్ ఉమా వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ సుదర్శన క్రియ కార్యక్రమంలో కొనేటి యాదగిరి, ఏరుకొండ నరసింహ, బొడ్డు శీను, పాకాల దినేష్, పాకల సత్యనారాయణ, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, మర్రి రమేష్ బోయ స్వామి, పల్లపు నోవేందేర్, గంగాపురం వెంకన్న, మేడబోయిన శ్రీను, చెరుకు వెంకన్న, కురుపాటి లింగయ్య, బొంగు శంకరయ్య, బెలిజ దిలీప్, పల్లపు రాకేష్, పల్లపు సాయి, పల్లపు భగవాన్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఎస్సీ మోచ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంకురి నరసింహ ఎన్నిక

### నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు , మరింత బాధ్యత పెరిగింది : అంకురి నరసింహ



దేవరకొండ ఏప్రిల్ 27 జనంసాక్షి
భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంకూరి నరసింహా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంకురి నరసింహ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ,నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి సిద్ధాంతాలను ఆదర్శాలను అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలతో పార్టీ కమిటీలతో, అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటానని, రాష్ట్రంలో ఎస్సీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పతిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం



చింతపల్లి ఏప్రిల్ 27(జనం సాక్షి)
చింతపల్లి మండలం మదనపురం గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానం చేశారు.. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి బావాన్ని పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు జంగిటి నరసింహ, జంగిటి శ్రీను,ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, హరి నాయక్, అంగిరేకుల గోవర్ధన్ ,పురోహితులు సీతా రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు గా మూడవ సారి ఎన్నికైన ఎస్కే,బడేసాబ్..



సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 27. జనంసాక్షి: సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఎస్కే బడేసాబ్ ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి నియామక పత్రాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తన నియామకానికి సహకరించిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర ఛైర్మెన్ ఆర్. ప్రకాష్ గౌడ్, ఐఎన్టియుసి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగన్న గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.బి. చంద్రశేఖర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ , లోడే రఘు గడ్డం శంకరయ్య, మహ్మద్ జానీ,మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం..




చింతపల్లి ఏప్రిల్ 27(జనం సాక్షి) గల్లీలో ఏదీ ఉన్నా ఢిల్లీలో మోడీ ప్రభుత్వం ఉండాలని ప్రజలంతా భావిస్తున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు..చింతపల్లి మండల కేంద్రం లోని సాయిబాబా దేవాలయంలో, వింజమూర్ కలియుగ హరి హర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఆలయ సిబ్బంది శాలువా తో సన్మానం చేసి సాయి చిత్రపటాన్ని అందజేశారు.. చింతపల్లి లో మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ హవా నడుస్తోంది. యావత్ దేశం మొత్తం మోడీ మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. దేశరక్షణకు మోడీ చిరునామా అయోధ్య రామాలయం ప్రజల మధ్య ఐక్యతను చాటుతుంది అన్నారు.రామాలయ నిర్మాణం ఒక్క మోడీ వల్లే సాధ్యమైంది, బిజెపి దేశానికి శ్రీరామరక్ష లాగా పనిచేస్తుందన్నారు.కాంగ్రెస్ వంద రోజుల పాలన లో పురోగతి లేదు ఆరు గ్యారెంటీల స్కీమ్ స్కాం అబద్దాల పేరుతో అధికారంలోకి వచ్చిందని అన్నారు.మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద బిజేపీ ప్రచారం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్ ,జిల్లా ప్రధానకార్యదర్శి చెనమోని రాములు, నల్గొండ బిజేపీ అధికార ప్రతినిధి కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత, అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, నక్క వెంకటేష్, కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, బొడ్డు మహేష్, కుందేళ్ళ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

## మేడే ను జయప్రదం చేయండి

### పల్లా దేవేందర్ రెడ్డిఏఐటీయూసీ కార్యదర్శి




నల్గొండటౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి): ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. 138వ మేడే దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా కార్యలయం లో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక పండుగగా మే డేని భావిస్తారని మే 1వ తేదీన అంతర్జాతీయంగా దాదాపు 180 దేశాలు మేడే దినోత్సవాన్ని జరుపుకుంటాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 1886 వ సంవత్సరంలో పని గంటల కొరకు చికాగోలో మొదలైన పోరాటంలో కార్మికుల రక్తం నుండి ఉద్భవించిందే ఎర్రజెండా అన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఇతర కార్మిక సంఘాలు వారి వారి జండాలను సృష్టించుకున్నారని కేవలం ఎర్రజెండా మాత్రం కార్మికుల రక్తం నుంచి ఉద్భవించిందన్నారు. భారతదేశంలోకి మొదటిసారిగా ఏఐటీయూసీ ద్వారానే ఎర్రజెండా వచ్చిందన్నారు. 104 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏఐటీయూసీ నే అని ఆయన కొనియాడారు. భారతదేశంలో మొదటిసారిగా ఏఐటీయూసీ నాయకులు, కమ్యూనిస్టు నేత సింగారవేలి శెట్టి ఆర్ 1923వ సంవత్సరంలో మద్రాసు నగరంలో ఎగరవేశారన్నారు. తాడిత పీడత అనగారిన వర్గాల శ్రేయసు కై పోరాడేది కేవలం ఎర్రజెండా నేనన్నారు. కార్మికుల సంక్షేమం కొరకు జరిగే పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ పండుగకు ఎలాంటి ఎలక్షన్ కోడ్ ఆంక్షలు పెట్టకూడదని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. మే డే. స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మికుల హక్కుల సాధనకై పోరాడరని ఆయన ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి వెంకటేశ్వర్లు, వి లెనిన్, గుండె రవి,ఎండి జానీ , యూసఫ్, మదార్ దస్తగిరి, బుర్రి రాములు,పి యాదయ్య,,నాగరాజు,కొండ రాములు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లౌక్య శ్రీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

చింతపల్లి ఏప్రిల్ 27(జనం సాక్షి) చింతపల్లి మండలం గొడుకొండ్ల(మాల్ )గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన లౌక్య శ్రీ హాస్పిటల్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హాస్పిటల్ లో జ్యోతి ప్రజ్వలన వెలిగించి హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో హాస్పిటల్ ప్రారంభించడం శుభ పరిణామమని, ప్రజలకు ,తల్లి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, లౌక్య , ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, హరి నాయక్,అంగిరేకుల గోవర్ధన్, చెట్లపల్లి హరిప్రసాద్, లౌక్య శ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను




హుజూర్ నగర్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని సిఐటియు ఆఫీసులో టౌన్ కమిటీ సమావేశం పిల్లల మరి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి హక్కును కాలరాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక బారాలు మోపిందని విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సైదులు. కాలింగి. నరసింహారావు బి. రవి శీతల. సింధు కరెంటు .శీను చింతకాయల. పర్వతాలు కొమర బోయిన. రాంబాబు మామిడి .గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని అన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ దేశంలో నెంబర్ వన్ గా అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని కొనియాడారు. తాము అధికారంలో ఉన్న, లేకున్నా ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటామని, వారి కోసం కొట్లాడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



చౌటుప్పల్,ఏప్రిల్ 27 జనంసాక్షి
చౌటుప్పల్మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ సిపిఎం మున్సిపాలిటీ సీనియర్ నాయకులు మాజీ చౌటుప్పల్ వార్డు సభ్యులు బత్తుల విప్లవ కుమార్,10వ వార్డు కార్యదర్శి దేపరాజుసహాయ కార్యదర్శి ఎర్రసాని సతీష్ కుమార్,మొగుదాల రాములు, బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, గోశిక నరసింహ, వీరితోపాటు వివిధ పార్టీల నుండి 75 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తుందని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుండడం అభినందనీయం అన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని త్వరలోనే ఆ భగవంతుడి ఆశీర్వాదంతో మునుగోడు ప్రజల దీవెనలతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయమన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యం అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ నేతృత్వంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కౌన్సిలర్ కొయ్యడ సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,బోయ దేవేందర్,పందుల రాజేష్ గౌడ్స,తీష్,చేర్కు లింగస్వామి గౌడ్మ,మురళి,ఎండి హన్ను, బొంగు జంగయ్య గౌడ్తొ,ర్పునూరి రవి గౌడ్,చెవగొని వెంకటేష్ గౌడ్,పాక చిరంజీవి,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు మృతి

### మృతదేహాలకు నివాళులుర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 27 (జనంసాక్షి)
రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ కొడుకు సాయికుమార్ చాడ గ్రామంలో సమీప బంధువుల ఇంట్లో ఎల్లమ్మ పండుగకు హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులుర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా వుంటాము అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మపాపయ్య, ఆత్మకూరు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం



గుండాల, ఏప్రిల్ 27(జనం సాక్షి)
యాదాద్రి జిల్లా గుండాల మండలం తుర్కల శాపూరం గ్రామంలో శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన ఉప్పుల వీరస్వామి, ఉప్పుల మహేష్ కు చెందిన గడ్డివాములు దగ్ధం కావడం జరిగింది. ఎండాకాలంలో పశువులకు మేత దొరకని సమయం గడ్డిని ఒకచోట సమకూర్చుకున్న గడ్డివాముకు నిప్పు కనికలు తోడు మధ్యాహ్నపు ఎండ రెండు కలిపి గడ్డివాములను దహించి వేశాయి. సుమారుగా రైతులకు 40 వేల రూపాయల నష్టం వాటిల్లిందని ప్రమాద స్థలానికి వచ్చిన ప్రజలు అనుకుంటున్నారు .రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం అందించాలని గ్రామ ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

### భారీ చేరికలతో జోష్ మీద ఉన్న కాంగ్రెస్

### మర్రిగూడ మండల టిఆర్ఎస్ ఖాళీ



మర్రిగూడ, ఏప్రిల్ 27, జనం సాక్ష:
మర్రిగూడ మండలం హస్తగతం, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు, మర్రిగూడ మండల టిఆర్ఎస్ ఖాళీ దిశగా అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్, తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లా దళిత బంధు మాజీ డైరెక్టర్ లపంగి నరసింహ, మర్రిగూడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రజాక్, అంతంపేట మాజీ ఎంపీటీసీ జంగయ్య , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శీను, వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, లెంకలపల్లి మాజీ సర్పంచ్ పాక నగేష్, కొట్టాల మాజీ సర్పంచ్ గంటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

### కొట్టాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నేర్లకంటి శ్రీనివాస్

మర్రిగూడ, ఏప్రిల్ 27, జనం సాక్షి: మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామంలో నూతన బి ఆర్ ఎస్ కార్యవర్గాన్ని నామపురం ఎంపీటీసీ నగేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది, గ్రామా శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శ్రీనివాస్ S/O చంద్రయ్య, ఉపాధ్యక్షులు గంట అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ప్రదాన కార్యదర్శి జనగాం శేఖర్ గౌడ్ , యూత్ అధ్యక్షుడు నేర్లకంటి శ్రీకాంత్, కార్యదర్శి గంట క్రిష్ణ, కార్యదర్శి నాగరాజు మరియు కార్యవర్గం సభ్యులు కంబాలపల్లి శంకర్,వీరేష్ ఆంజనేయులు, సైదులు గ్రామస్థులు పాల్గొన్నారు,



## తెలంగాణ రాష్ట్రంలో 100% కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ ముందుకు సాగుతున్నది

### రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే



నల్గొండ, ఏప్రిల్ 27(జనంసాక్షి)
నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన అధునాతన 5 కోర్టుల భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కోర్టులో నూతనంగా నిర్మించిన 5 కోర్టుల అదునాతన భవనంలో డిజిటలైజేషన్ తో పాటు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి లైబ్రరీ, రిక్రియేషన్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కోర్టుల డిజిటలైజషన్ లో నల్గొండ రెండవదని ,పూర్తి స్థాయి లో డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు మంచి అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ కు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చాలామంది పౌరులకు న్యాయవ్యవస్థతో సంబంధం ఉంటుందని ,ఎప్పటికప్పుడు వచ్చే మార్పులకు అనుగుణంగా న్యాయవ్యవస్థ పనిచేసినట్లయితే చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయవచ్చని అన్నారు. అంతేకాక మౌలిక సదుపాయాలు , అన్ని రకాల సౌకర్యాల కల్పనతో పాటు, అడ్వకేట్లు న్యాయాధికారులకు ఎప్పటికప్పుడు సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు సైతం సామర్థ్యం పెంపుదలకు ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చేవారికి అందుబాటులో ఉన్న చట్టాలు, సౌకర్యాలతో నాణ్యమైన న్యాయాన్ని ఇచ్చేందుకు న్యాయవ్యవస్థ కు ఇది మంచి అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. ఇకపై నల్గొండ జిల్లా కోర్టులో కేసులన్నింటిని డిజిటలైజేషన్ చేసే అవకాశం ఉందని అన్నారు.నల్గొండ బార్ అసోసియేషన్ మరియు బెంచ్ సమన్వయంతో న్యాయం కోసం వచ్చే ప్రజల కోసం సహకరించి సత్వర న్యాయం అందించాలని కోరారు. హైకోర్టు జడ్జి వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ్ సేన్ రెడ్డి ,జిల్లా ప్రిన్సిపల్ ,సెషన్స్ జడ్జి నాగరాజు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి,నూతన కోర్టు ఆవరణలో మర్యాదపూర్వకంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, హైకోర్టు జడ్జిలను కలిసి బొకేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు ,న్యాయ అధికారులు, అడ్వకేట్లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

